# విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



ప్రజాపక్షం/కోదాడ: కోదాడ పట్టణంలో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్ తండాలో రూ.2.50 కోట్లలో నిర్మించిన 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రజల విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల వినియోగదారులకు లోవోల్టేజీ సమస్య తీరనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 20 మే , 2025 | పేజీలు : 06


# శ్రీసాయి గణేష్ హాస్పిటల్ సీజ్

### తప్పుల మీద తప్పు చేస్తున్న హాస్పిటల్ నిర్వాహకులు

### తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుల తనిఖీ లో బయటపడ్డ డాక్టర్ల బాగోతం

### వచ్చిరాని వైద్యంతో రోగిని బలి తీసుకున్న వైద్యులు





ప్రజాపక్షం/ సూర్యాపేట: అర్హత లేని వైద్యులతో రోగులకు ప్రాణాల తో గత కొంతకాలంగా చలగాటం ఆడుతున్న నిర్వాహకులకు నోటీసులు ఇచ్చిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఉన్న శ్రీసాయి గణేష్ హాస్పిటల్‌ని సీజ్ చేశారు. గత నెలలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు ఈ హాస్పిటల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేయగా అర్హత లేని వైద్యులు రోగులకు వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు . రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న విషయమై సదరు మెడికల్ కౌన్సిల్ సభ్యులు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటచలం కు ఈ విషయం తెలియపరుస్తూ నివేదికను అందజేశారు. అనంతరం హాస్పిటల్ నిర్వాహకులకు, రోగులకు సేవలందిస్తున్న వైద్యుడికి నోటీసులు జారీ చేశారు. ఇది ఇలా ఉంటే సూర్యాపేట పట్టణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు హాస్పిటల్ పై వైద్యుడిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. దీంతో ఈ హాస్పిటల్, వైద్యుడిపై, పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈ హాస్పిటల్ పై విచారణ జరుగుతున్నట్లు ఇటీవల మీడియాకు వెల్లడించారు. ఇది కొనసాగుతున్నదని హాస్పిటల్ నిర్వాహకులు, వైద్యులు తప్పుల మీద తప్పులు చేస్తూ... రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడు తున్నారు. ఈ విషయంలో వారిని ఎవరైనా ప్రశ్నిస్తే తమ తప్పేమీ లేదని గిట్టని వారు తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో సానుభూతి కోసం ప్రచారం సాగించారు. దీనిలో భాగంగానే అధికారులు హాస్పిటల్ చేసినట్లు ప్రచారం తెలిసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటా చలం కూడా హాస్పిటల్ ను ఎందుకు సీజ్ చేశారో మీడియాకు వెల్లడించలేదు.

వచ్చి రాని వైద్యంతో రోగి బలి తీసుకున్న వైద్యులు రాజకీయ పలుకుబడితో ప్రాణానికి వెలకట్టిన వైనం అర్హత లేని వైద్యులతో హాస్పిటల్ వైద్యం చేస్తున్న నిర్వాహకులు.. తమ పై వచ్చిన ఆరోపణలు లెక్కచేయకుండా రోగులకు వైద్యం చేస్తున్నారు . సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ మహిళ గర్భసంచి బాధపడుతూ హాస్పిటల్ చికిత్స కోసం రాగ వచ్చిరాని వైద్యం చూసి ఆమె ప్రాణాల మీదకు తెచ్చారు. రోగి కుటుంబ సభ్యులు, బంధువులు వారిని ఇదేమని ప్రశ్నించగా తామే ఆమె పూర్తి వైద్యం చేయిస్తామంటూ హైదరాబాద్ యశోద హాస్పిటల్ కు మెరుగైన చికిత్స కోసం తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగి మృతి చెందడంతో బంధువులు ఆందోళనకు సిద్ధం కాక సోమవారం ఉదయం తమ రాజకీయ పలుకుబడితో ఆమె ప్రాణానికి వెలకట్టి డబ్బు ముట్ట చెప్పినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్వాహకులు వారికి ఆశ చూపిన డబ్బులకు పోవడంతో అధికార పార్టీకి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ భర్త నేరుగా బెదిరింపులకు తెలిసింది. మృతురాలు కుటుంబ సభ్యులు బంధువులతో బేరసారాలు ఆడుతుండగానే హాస్పిటల్ ను మూసివేసిన నిర్వాహకులు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులతో పహారా ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ విషయాలని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున లోకల్ మీడియా ప్రతినిధులు పోస్ట్ చేయడంతో దీనిని సుమోటోగా తీసుకొని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హాస్పిటల్ సీజ్ చేసినట్లు మరో ప్రచారం సాగుతుంది.



# 24 గంటల్లోనే దొంగలను పట్టుకున్న పోలీసులు

ప్రజాపక్షం/నల్లగొండ: వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి వృద్ధురాలిని కట్టేసి, చేతులతో కొట్టి గాయపరచి ఒంటి మీద ఉన్న మూడు తులాల పుస్తెల త్రాడును, నాలుగు రోల్డ్ గోల్డ్ గాజులను దొంగిలించిన కేసును 24 గంటల లోపు చేదించి నేరస్తులను పట్టుబడి చేసినట్లు డిఎస్పి శివరాం రెడ్డి తెలిపారు. సోమవారం డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరం జరిగిన 24 గంటలలో నే జిల్లా పోలీసులు నిందితులను పట్టుబడి చేశారని తెలిపారు.వీరి వద్ద నుండి (3) తులాల బంగారు ఛైను, నాలుగు రోల్డ్ గోల్డ్ గాజులు, హోండా యాక్టివా, నేరస్తుల యొక్క మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు బంగారం విలువ 3,00,000 లక్షల విలువ ఉంటుందని పేర్కొన్నారు.ఎ 1మల్లం నర్సింహా పరారీలో ఉండగా ఎ 2 సత్యారం క్రిష్ణ, ఎ 3 మామిడి బాల కృష్ణ,ఎ 4 ముష్టి వెంకటేష్ లు ఈనెల 17న మధ్యాహ్నం సమయంలో నకిరేకల్ పట్టణంలోని విటి కాలనీ లో నివాసం ఉంటున్న నాగులవంచ లక్ష్మమ్మ అను పేరు గల వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి వృద్ధురాలిని కట్టేసి, చేతులతో కొట్టి గాయపరచి ఒంటి మీద ఉన్న మూడు తులాల పుస్తెల త్రాడును, నాలుగు రోల్డ్ గోల్డ్ గాజులను దొంగిలించిన కేసు పై ఈనెల 18న సాయంత్రం తిప్పర్తి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఒక హోండా యాక్టివా మోటార్ సైకిల్ పైన వెళుతున్న ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూసి తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించగా, అనుమానం కలిగి, వెంట పడి పట్టుకొని తనిఖీ చేయగా వారి దగ్గర ఒక పుస్తెల త్రాడు దొరికింది. తదుపరి విచారణలో సదరు వ్యక్తులు ఈనెల 17న విటి కాలని, నకరేకల్ లో ఒక వృద్ధురాలి ఇంట్లోకి వెళ్లి కిరాయికి ఏమైనా రూమ్ ఖాళీగా ఉన్నాయా అని అడుగగా, ఖాళీ లేదని చెప్పడంతో,త్రాగడానికి నీళ్ళు కావాలని అడుగగా, సదరు వృద్ధురాలు నీళ్ళు తీసుకొని రావడానికి లోనికి వెళ్ళిన సమయంలో ఆమె ఇంటి లోనికి జొరబడి, ఆమెను ఒక దుప్పటిని చింపి దానితో, ఆమె మూతిని, కాళ్ళు, చేతులు కట్టివేసి, చేతులతో ఆమె మొఖం పైన పిడి గుద్దులు గుద్ది, ఆమె ఒంటి పైన వున్నాఒక బంగారం చైను, చేతికి వున్నా గాజులు గుంజుకొని పారిపోయినట్లు తెలిపారు. వారితో పాటు ఇంకా ఇద్దరు కూడా నేరంలో పాల్గొన్నట్లు తెలుపగా, వారిని పట్టుబడి చేయడం జరిగింది. సదరు నేరస్తుల పేర్లు చెప్పడం జరిగిందని పేర్కొన్నారు.నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఇట్టి దొంగతనం ను కేసు నమోదు అయిన 24 గంటల లోపు చేదించి నేరస్తులను పట్టుబడి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పి అభినందించారు.

# స్క్రూటినీ ప్రక్రియ వేగవంతం

## యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

ప్రజాపక్షం/యాదాద్రి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములైన రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తు స్క్రూటినీ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ అనంతరం ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాంలపై సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ రెండవ తేదీన రాజీవ్ యువ వికాస పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జారీ చేయవలసి ఉన్నందున స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. బ్యాంకులలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా 95 శాతం పూర్తయిందన్నారు. 4314 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నందున అందుకు కారణాలను విశ్లేషించి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించని లబ్ధిదారుల దరఖాస్తులను నోటీసులు ఇచ్చి తెలపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా 160 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు రూ.లక్ష వారి ఖాతాలలో వేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ మొదలు పెట్టని లబ్ధిదారులను ఎంపీడీవోల ద్వారా గుర్తించి డిఆర్డిఓ ద్వారా చేయూతనిప్పించాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పునాది చేపట్టి బేస్మెంట్ త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని, వర్షాలు పడుతుండగా గోడలు నిర్మించుకోవచ్చు అని క్యూరింగ్‌కు అవకాశం ఉంటుందన్నారు. పునాదిలో ఉంటే గుంటలలో నీళ్లు నిలిచి ఇంటి నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలు ఉత్పన్నమవుతాయన్నారు. ప్రజావాణిలో



స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని సత్వరమే పరిష్కరించాలని, అలాగే ప్రజా పాలనలో కూడా సుమారు 30 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు నిలవ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పిసిఈఓ శోభారాణి, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ పల్టీ మహిళ మృతి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలోని కాటెపల్లి బ్రిడ్జి వద్ద ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి చెందినట్లు మోటకొండూర్ ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. వివరాలలోకి వెళితే మండలంలోని ముత్తిరెడ్డిగూడెం చెందిన పట్ల నరసింహ, పట్ల పద్మ భార్యాభర్తలు వృత్తిలో భాగంగా గ్రానైట్ రాళ్లు ట్రాక్టర్ నెంబర్ ఎపి24 టిఎ 513 ద్వారా ఖాళీ చేసి తిరుగు ప్రయాణంలో కాటేపల్లి బ్రిడ్జి వద్ద అతి వేగంతో వెళ్లడంతో ఎదురుగా వచ్చే లారీని తప్పించబోయి రోడ్డు కింద గోతిలో పడిపోవడంతో ఇంజన్ పై కూర్చున్న పట్ల పద్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు, మృతురాలి కుమారుడు పట్ల మత్స్యగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ యాదవ్ తెలిపారు.

## చింతపల్లి నూతన ఎస్ఐగా రామ్మూర్తి



**ప్రజాపక్షం/చింతపల్లి** : చింతపల్లి మండల నూతన ఎస్ఐగా ఎమ్ రామ్మూర్తి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించి బి యాదయ్య బదిలీపై హైదరాబాదుకు వెళ్ళారు. కొండమల్లేపల్లిలో బాధ్యతలు నిర్వహించిన రామ్మూర్తి చింతపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలలో ప్రజ లు పోలీసులకు సహకరించాలన్నారు. ఎవరయిన శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

## మునగాల తహసీల్దార్ సత్యనారాయణ

**ప్రజాపక్షం/మునగాల:** మునగాల తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సోమవారం భువనగిరి జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికల విధులలో భాగంగా భువనగిరి జిల్లా నుండి వచ్చి మునగాల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తహసీల్దార్ ఆంజనేయులు ఇక్కడ ప్రజలకు అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందడంతో పాటు మునగాల మండలంలో అందరికి సుపరిచితుడిగా ఉండేవాడు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆంజనేయులును ఘనంగా సన్మానించారు. మునగాల డిప్యూటి తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణను సోమవారం ఇన్‌ఛార్జి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.



# జూన్ 14న సబ్ నేషనల్ లోక్ అదాలత్

**ప్రజాపక్షం/యాదాద్రి :** జూన్ 14వ తేదీన సబ్ నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వి.మాధవి లత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రదాత, హైదరాబాద్ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యూఢిల్లీ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాద్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి/చైర్మన్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, యాదాద్రిభువనగిరి మార్గదర్శకాలకు అనుగుణంగా, ఈ అథారిటీ అన్ని సివిల్, క్రిమినల్ కాంపౌండబుల్, ప్రీలిటిగేషన్ విషయాల పరిష్కారం కోసం ప్రీసిట్టింగ్లను నిర్వహిస్తోందని తేదీ 14.06.2025న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి కోర్టులో లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేస్తోందని, లోక్ అదాలత్ బెంచ్‌లను ఉపయోగించుకోవడానికి వారి విషయాలను పరిష్కరించడానికి, శాంతియుతంగా, స్నేహపూర్వకంగా జీవించడానికి పట్టణ, గ్రామీణ ప్రతి మారుమూల గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ అథారిటీ వీడియో, ఆడియో క్లిప్ల ద్వారా 14.06.2025 వరకు జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యదర్శులకు అవసరమైన సూచనలను జారీ చేయడం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ఆడియో క్లిప్ ప్లే చేయడానికి వాట్సాప్ నంబర్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న ప్రజా చిరునామా వ్యవస్థ ద్వారా గ్రామస్తులందరినీ సమీకరించడానికి జాతీయ లోక్ అదాలత్ యొక్క ఆడియో క్లిప్పు 14.06.2025 వరకు ప్లే చేయడానికి వెంటనే చర్య తీసుకోవాలన్నారు.

## ఉద్యోగుల పట్ల కెటిఆర్, హరీష్‌రావుల సవతి తల్లి ప్రేమ తగదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పదేండ్లు అధికారంలో ఉండి ఏనాడూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పట్టించుకోని, ఉద్యోగులతో కనీసం చర్చించని కేటీఆర్, హరీష్‌రావులు ఇప్పుడు ఉద్యోగుల పట్ల మొసలి కన్నీరు కార్చడం తగదని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఉద్యోగుల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వలేదన్నారు. పది సంవత్సరాల్లో ఏనాడైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసి చర్చించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల, పీఆర్‌సీ, డీఏలు అందించకుండా పెండింగ్‌లో పెట్టారని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ పేరుతో ఉపాధ్యాయులకు పదోన్నతులు రాకుండా అడ్డుకున్నారని, జీవో నెం.317తో ఉద్యోగ, ఉపాధ్యాయులను ఇతర జిల్లాలకు పంపి ఇబ్బందులు పెట్టారని అన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల నాయకులు ఉద్యోగులను మభ్యపెట్టే మాటలు కట్టిపెట్టాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 1వ తేదీన జీతాలు ఇవ్వడం మినహా ఏం చేయలేదని, వెంటనే పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్‌సీ వెంటనే అమలు చేయాలన్నారు.

# ఘనంగా శతఘటాభిషేకం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమాన్ జయంతి పంచాహ్నిక ఉత్సవాలలో భాగంగా సోమవారం వేదపండితులు ఫణికుమారాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా శతఘటాభిషేకం నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేకంగా పంచామృత అభిషేకం తో పాటు హోమం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాధచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ పౌండర్ ఫ్యామిలి మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ దేవాలయంలో ఐదురోజుల పాటు నిర్వహించే వేడుకల్లో భాగంగా మంగళవారం లక్ష మల్లెపూల పుష్పార్చన, బుధవారం లక్ష నాగవల్లి దళార్చన పూజ (తమలపాకులు)లతో గురువారం తెల్లవారుజామున 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామి వారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంద పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి రామానుజ చార్యులు, ధరూరి శ్రీధరాచార్యులు, ధరూరి పవనకుమారాచార్యులు, కార్తీకాచార్యులు, భక్తులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాశ్, పబ్బా రామ్మూర్తి, పురంనాగరాజు, దేవేంద్రచారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వీరజవాన్ మురళీనాయక్ మృతిపట్ల నివాళులు




**ప్రజాపక్షం/కోదాడ:** భారత్, పాకిస్తాన్ యుద్ధంలో మృతి చెందిన వీర జవాన్ మురళినాయక్ మృతి దేశానికి తీరని లోటు అని లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా భవనంలో ఏజెంట్ల సంఘం నాయకులు, కార్యాలయ ఉద్యోగులతో కలిసి వీరమరణం పొందిన మురళినాయక్ చిత్రపటానికి, పహాల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన ఎల్ఐసి మేనేజర్ సుశీల్ నాథనియల్, ఏజెంట్ సంతోష్ జగదేల్‌తో పాటు మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. మురళినాయక్ చిన్నతనంలోనే సైన్యంలో చేరి దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేశారని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లేష్, కోశాధికారి సొందుమియా, సూర్యనారాయణ, నాగిరెడ్డి, మధుర వెంకటరెడి, వెంకటాద్రి, సైదా, రమేష్, సంజీవయ్య, విజయశంకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## తరుగులు, కోతల పేరుతో రైతులపై భారం మోపవద్దు

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ఆకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నందున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోఉన్నటువంటి ధాన్యంను కొనుగోలు, కాంటాలు వేయడంతో వేగవంతం చేయాలని తెలంగాణ రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జన సమితి నాయకులతో కలిసి ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం కృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాటాలు వెంట వెంటనే వేయకపోవడంతో కల్లాలలో ధాన్యం తడుస్తుందని దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు కా లం నెత్తిమీదకు వస్తున్నా, ఇంకా కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం కాంటాలు కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదునుగా భావించిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు లోడింగ్ చార్జీల పేరుతో, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. జాటోతు శ్రీను, తండు రాములుగౌడ్, సుమాన్, యాకుబ్, చింత నాగమోహన్ తదితరులున్నారు.

## జూన్1న సిపిఐ మండల మహాసభ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** వచ్చేనెల 1వ తేదీన పోచంపల్లి పట్టణ కేంద్రంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కమిటీ కార్యదర్శి గోడల్ల నాగ భూషణ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణ కేంద్రంలో ఆయన పార్టీ మండల కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ పార్టీ తలపెట్టే ఈ కార్యక్రమానికి ముందే మండలంలోని పట్టణ, మున్సిపల్ కమిటీ, గ్రామ కమిటీల మహాసభలను పూర్తిచేసుకుని మండల స్థాయిలో జరిగే మహాసభను పార్టీ క్యాడర్ మొత్తం పూర్తిస్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలని కౌన్సిల్ తీర్మానించినట్లు ఆయన తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకోబడనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సుర్కంటి సాయి రెడ్డి, సంగెం గణేష్, కంటే శ్రీశైలం, వంగరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రక్షణ నిధికి విరాళం

**ప్రజాపక్షం/గద్వాల్ ప్రతినిధి:** జాతీయ రక్షణ నిధికి విరాళంగా లక్ష రూపాయలు అందజేసిన గోరంట్ల లక్ష్మి కాంత్ రెడ్డి ని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. సోమవారం కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మి కాంతా రెడ్డి రైతు, విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై అపారమైన దేశ భక్తిని ప్రదర్శించారు. రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంకు ఖాతాలో జమైన రూ. 1,00,000ను జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసిన దేశ రక్షణ కోసం నిరంతరం సాహసంగా సేవలందిస్తున్న భారత సాయుధ దళాల పట్ల తన గాఢమైన గౌరవాన్ని, సేవా భావాన్ని గోరంట్ల లక్ష్మి కాంతా రెడ్డి ప్రదర్శించారు. సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని ఇతరులకు చేరువ చేయడం గొప్ప ఉదహరణ లక్ష్మి కాంతారెడ్డి సేవా స్ఫూర్తి అందరికీ ప్రేరణగా నిలవాలని అన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సత్వరం అమలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** రైతులకు విద్యార్థులకు, మహిళలకు, ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు సత్వరము అమలు చేసేందుకు కృషి చేస్తానని మర్రిగూడకు బదిలీపై వచ్చిన తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. సోమవారం బాధ్యతలు తీసుకున్న అనంతరము మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి మధ్యవర్తిత్వము లేకుండా నేరుగా కార్యాలయానికి వచ్చిన వ్యక్తులతో సమస్యలు తెలుసుకొని పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ఉంటానని తెలిపారు. అంతరము కార్యాలయ సిబ్బంది బొక్యాతో సన్మానించారు.

## నూతన ఎస్ఐగా భాధ్యతలు స్వీకరించిన లోకేష్



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండల నూతన ఎస్ఐగా పి. లోకేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన సతీష్ హైదరాబాద్ డిఐజి ఆఫీస్‌కు బదిలిపై వెళ్లగా నల్గొండ సిసిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న పి. లోకేష్ బదిలిపై చందంపేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘీక కార్యక్రమాలు, జూదం, అక్రమ మధ్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గంజాయి రవాణాను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నూతన ఎస్ఐగా అజ్మీరా రమేష్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి మండల నూతన ఎస్ఐగా అజ్మీరా రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి చింతపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ అజ్మీరా రమేష్‌కు దేవాలయ కమిటి చైర్మన్ నాయిని మాధవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు నజీర్ మౌలానా, పోలీస్ సిబ్బంది తదితర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజ్మీరా రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తాను ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తనకు తెలియజేసినట్లయితే న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

## గడ్డి అందజేత

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి తన వ్యవసాయ బావి వద్ద నుండి యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలకు రెండు ట్రాక్టర్ల, సుమారు 150 కట్టల గడ్డిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చాలామంది వరి చేళ్లలో వరి కోసిన అనంతరం గడ్డిని చేన్లలో తగలబెట్టకుండా ఆ గడ్డిని సేకరించి గోశాలకు పంపిస్తే గోవులకు ఆహారాన్ని అందించి గోసేవ చేసుకున్నపుణ్యం దక్కుతుందన్నారు.



# అభివృద్ధి పనులను వేగంగా చేయించండి

**ప్రజాపక్షం/భువనగిరి :** పట్టణంలో నిర్వహించే అభివృద్ధి పనులను వేగంగా చేయించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. పనులు పూర్తి చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేసి రోడ్లపై చిరు వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్‌లోకి తీసుకొని వచ్చి వాళ్లకు ఉపాధి కల్పిస్తూ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం తొలగిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బొమ్మయిపల్లి శిధిల వ్యవస్థలో ఉన్న ఎస్సీ కమిటీ హాల్ భవనాన్ని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని హై టెన్షన్ వైర్లను, ఇందిరానగర్‌లోని ఇరుకైన గల్లీలలో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పై నమ్మకం వచ్చే విధంగా



పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులతో వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహా, పిట్టల బాలరాజ్, దాసరి మధు బట్టు మహేందర్, సిరిపంగ శివలింగం, ఇటుకల దేవేందర్ పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు అండగా కల్యాణ లక్ష్మి



**ప్రజాపక్షం/ హాలియా:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకునేందుకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు అందిస్తూ వారికి ఆర్థిక చేయూతనియడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని 132 మంది లబ్ధిదారులకు రూ.1. 32 కోట్ల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడపిల్లలకు వివాహాలు జరిపించేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి అట్టి పేదలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రఘు ఏ ఎస్ ఓ రవి నాయక్ మార్కెట్ డైరెక్టర్లు రఘుపతి రెడ్డి వెంకటేశ్వర్లు చెరుపల్లి ముత్యాలు, పాండు నాయక్, మాజహార్ హుస్సేన్, పోగుల నాగార్జున రెడ్డి, తక్కెళ్ళపల్లి సైదులు, బూడిద విజయ్ పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఖమ్మం శ్రీచైతన్య అడ్మిషన్ రూమ్ సీజ్


**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల అడ్మిషన్స్ సెంటర్‌కు విద్యాశాఖ అధికారులు సోమవారం తాళం వేశారు. గత కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు కాగా విద్యాధికారులు నిర్లక్ష్యం వీడి సోమవారం అడ్మిషన్ రూంను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య పాఠశాలకు ప్రభుత్వ అనుమతిలేదని ప్రకటించిన పాఠశాల యాజమాన్యం




ముందస్తూ ప్రచారం, అడ్మిషన్స్ కొనసాగించడం సరైనదికాదన్నారు. అనుమతులు లేకుండా విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తే ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో కొర్ర రాహుల్, ప్రభాస్, రాజేష్, చరణ్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి : ఇద్దరికి గాయాలు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** కారును ఆజాగ్రత్తగా నడుపుతూ ముందున్న ద్విచక్ర వాహనంను ఢీకొట్టడంతో వాహనదారుడు అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలం పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి నల్లగొండ నుండి నార్కట్‌పల్లి వైపుకు వస్తున్న బలెనో కారు టీఎస్ 11ఈజి 5679 నెంబర్ గల కారును డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ ముందున్న యాక్టివా బైక్ టిఎస్ 05ఈఎక్స్2561 ను ఢీకొట్టగా బైక్ పై ఉన్న మండలానికి చెందిన అక్కెనపల్లి గ్రామ వాసి అక్కెనపల్లి సునీల్ సంఘటన స్థలంలోనే మరణించాడని తెలిపారు. అంతేకాకుండా ఆజాగ్రత్తగా కారును నడపడంతో బైక్‌ను ఢీకొట్టిన అనంతరం రోడ్డు పక్కన ఆగి ఉన్న మరో మూడు వాహనాలను ఢీకొట్టగా, ఈ ఘటనలో మరో ఇద్దరు వ్యక్తులు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి మృతదేహాన్ని పోస్టుమార్టం



నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన సునీల్‌కు గత 3 నెలల క్రితమే వివాహం జరిగింది. ఉద్యోగరిత్యా నల్లగొండలో నివాసం ఉంటున్నాడు. రేషన్ బియ్యం తీసుకోవడానికి స్వగ్రామమైన అక్కెనపల్లికి ప్రయాణమైనట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి. క్రాంతి కుమార్ తెలిపారు.



## మహాలింగేశ్వరుడికి ఎమ్మెల్యే పూజలు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంలో నెలకొని ఉన్న మహాలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవం సోమవారం రోజున కన్నుల పండుగగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణాన్ని భక్త జనసందోహం మధ్య అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు తెచ్చిన తలంబ్రాలను శివపార్వతులకు అందజేసి మొక్కులు తీర్చుకున్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధికి కావల్సిన నిధులను మంజూరు చేస్తానని ఈ సందర్భంగా గ్రామస్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాస్, జడల చినమల్లయ్య, కాటం వెంకటేశం, ఆలయ కమిట సభ్యులు దాదె విఠల్‌రెడ్డి, మల్లెబోయిన మల్లేష్, గంగాపురం లింగస్వామి, రెముడాల నర్సింహ్మా, చొప్పరి లింగస్వామి, దాదె ఉపెందర్‌రెడ్డి, రెముడాల ఉపెందర్, నోముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు, ఆధ్యాత్మిక చింతన కొరకు గ్రామాలలో బొడ్రాయి ప్రతిష్ఠను నిర్వహించడం శుభసుచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ ఎడ్ల కళావతి దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రమావత్ జగన్‌నాయక్, కృష్ణారెడ్డి, మోహన్‌నాయక్, గురువాచారి, శ్రీనయ్య, సాయిలు, రామకృష్ణ, రమేష్‌నాయక్, వెంకటేష్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో రైతుల ధాన్యాన్ని కొనలేని పరిస్థితి

**ప్రజాపక్షం/డిండి;** ప్రజా పాలనగా చెప్పుకొని పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ పాలనలో రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయలేని దారుణ పరిస్థితులు ఎదురయ్యాయని, ధాన్యం కొనుగోలు చేయడంలో మంత్రులు, ఎంఎల్ఏలు పూర్తిగా విఫలమయ్యారని బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి ఆధ్వర్యంలో డిండి మండలంలోని కందుకూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి ధాన్యం పండించిన రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని, డిండి మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యం సుమారు 200 లారీలపై చిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు అధికార ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ, కొండల్, సాయికుమార్, శ్రీకాంత్, రమేష్, వెంకటేష్, ప్రసాద్, భాస్కర్, వేణు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## తహసీల్దార్‌కు సత్కారం

ప్రజాపక్షం/వేములపల్లి: మండల నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన హేమలతను సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్క రించి స్వాగతం పలికారు.ఆయన వెంట సిపిఐ నాయకులు జడ భీమయ్య బస్కా పరమేష్, పుట్టల కృష్ణ, మాతంగి సత్యం దాసరి లింగయ్య, జిల్లా ఆనందం తదితరులు ఉన్నారు.

## బడిబాట షెడ్యూల్‌ను వాయిదా వేయాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: జూన్ 6 తేదీ నుండి బడిబాట కార్యక్రమం నిర్వహించడానికి పాఠశాల విద్యాశాఖ జారి చేసిన ఉత్తర్వులు సవరించాలని ముస్లింల బక్రీద్ పండుగ ఉన్న దృష్ట్యా బడిబాట షెడ్యూల్ ను వాయిదా వేయాలని మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (మెవా) నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు యం.ఏ.గఫూర్ ప్రధాన కార్యదర్శి ఎండి ముబీన్ కోరారు. జూన్ 6న ముస్లింల యేమే అర్పా పండుగ, జూన్ 7న బక్రీద్ పండుగ ఉన్నదని పండుగల దృష్ట్యా ప్రకటించిన బడిబాట షెడ్యూల్ లో మార్పు చేయాలని జూన్ 9 నుండి బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని వారు పాఠశాల విద్యాశాఖ అధికారులను కోరారు.

# గొల్లకురుములకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: కాంగ్రెస్ గొల్లకు రుములకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కమిటి ఆధ్వర్యంలో చేతివృత్తిదారుల భవనంలో జిల్లా అధ్యక్షులు కడం లింగయ్య అధ్యక్షతన జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లకురుములకు గొర్రెలు కొనుగోలు చేయడా నికి ఒక్కొక్కరికి రెండు లక్షల నగదు బదిలీ చేస్తాను అని, పశు సంవర్ధకశాఖలో ఖాళీ పోస్టులు, గొర్రెలు, మేకలకు పశువుల ఆసుపత్రి, అన్ని రకాల రోగులకు సంబంధించిన వ్యాక్సిన్, నట్టల మందు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గొర్రెలు ప్రమాదవశాత్తు చనిపో యిన వాటికి ఇన్సూరెన్స్ ఉచితంగా చేపిస్తామని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెలకు పది లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారని, ఇప్పటికీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావాస్తున్న గొల్లకురు ముల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. పశు సంవర్ధక శాఖకు వెంటనే మంత్రిని కేటాయించి గొల్ల కురుముల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ కోసం డిడి లు కట్టిన వారు చాల మంది ఉన్నారని, వారందరికి వెంటనే గొర్రెలు పంపిణీ చేపట్టాలని అన్నారు. సొసైటీ ఎన్నికలు నిర్వహించడంలో అధికారులు అలసత్వం వీడా లని, గొల్లకురుముల ఐక్యంగా ఉండి ప్రభు త్వంపై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబో యిన రవి, కడెం లింగయ్య, వజ్జ వినయ్, కంచు కొట్ల శ్రీనివాస్ రాజులు, నాగరాజు, గుండాల లింగయ్య, వీరబోయిన సైదులు, చిట్టింగి యాద గిరి, కుక్కల సాంబయ్య, ఎం.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోపాలుడి కల్యాణం

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: శ్రీవారిజాల వేణుగోపాల స్వామి వారి కళ్యాణం చూడముచ్చటగా,కన్నుల పండుగగా నిర్వహించారు. సోమవారం మండలకేంద్రంలోని శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం ప్రాంగణంలో రుక్మిణి , సత్యభామ సమేత శ్రీవారిజాల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహోత్సవ కళ్యాణ మహోత్సవమును ఆలయ ఛైర్మన్ దోసపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్, మాజీ ఎంపిటిసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, నట్టు సత్తయ్య, ఆలయ కమిటి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అడ్మిషన్స్ కోసం పాఠశాలలో సంప్రదించాలి

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025/2026 విద్యా సంవత్సరం నుండి ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ గ్రూప్ అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు ప్రారంభించబడుతుందని ఈ గ్రూప్ నందు 40 సీట్లు ఉన్నందున మండలంలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కస్తూర్బా పాఠశాల, కళాశాలలో సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ సోమవారం తెలిపారు. అలాగే ఈ ఏడాది ఆరవ తరగతి నందు 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని అడ్మిషన్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## రైతుల ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/డిండి: ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధా న్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా మిల్లర్లు అన్‌లోడ్ చేసుకోవా లని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్ అన్నారు. సోమవా రం ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాల్లో అధికారులు మాచర్ చూసి లోడ్ చేస్తున్న మిల్లర్లు మాత్రం తరుగు పేరుతో 5 నుండి 6 కిలోల తరుగు తీస్తున్నారని అలాగైతేనే లారీ అన్‌లోడ్ చేస్తున్నారని ఇలాంటి చర్యలు సమంజసం కాదని తక్షణమే అధికా రులు సం బంధిత మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని ఇప్పటి కే లారీల కొరతతో ఒక్కో రైతు నెల రోజులుగా కొనుగోలు కేంద్రా ల్లో పడిగాపులు కాసి ధాన్యం లోడ్ చేస్తే మిల్లర్లు తరుగు పేరుతో కోత విధించడం సరికాదన్నారు. కలెక్టర్ ఇటీవలే మిల్లర్లతో మా ట్లాడినా రైతుల పట్ల మిల్లర్లలో మార్పు రాకపోవడం దారుణ మన్నారు.

## ఎఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులుగా వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/ నల్లగొండ: ఈనెల 15 నుండి 18 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుపతి జిల్లాలో జరిగిన ఎఐవై ఎఫ్ 17వ జాతీయ మహాసభలలో ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా బాధ్య తలు నిర్వహిస్తున్న తీర్పారి వెంకటే శ్వర్లును జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఈ మహాసభలో నూతన జాతీయ కమిటీని ఎన్నుకు న్నారు.అందులో నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఎల్లగల గూడెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ను జాతీయ సమితి సభ్య లుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల క్ట్రోల్ సంస్కరణల కొరకు దేశవ్యాపి తంగా 5 కోట్ల యువతి యువ కుల సంతకాల సేకరణకు ఎఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపుని వ్వడం జరిగిందన్నారు. ఈనెల 15 నుండి 18 వరకు తిరుపతి పట్ట ణంలో జరిగిన ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల సందర్భంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. అదేవిధంగా నవంబర్ నెలలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు యూత్ మార్చ్ చేపట్టనున్నట్లు తెలిపారు. యువజన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వెంకటేశ్వర్లు ఎన్నిక పట్ల మునుగోడు సిపిఐ మండల సమితి, ఏఐవైఎఫ్ మండల శాఖ, ఏఐఎస్ఎఫ్ మండల శాఖ అభినందనలు తెలియజేశారు.

# సుందరయ్య ఆశయాలను సాధించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పేదల కోసం నిరంతరం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. సోమవారం సుంద రయ్య 40వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఈదు లగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యా లయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్ర మంలో జ్యోతి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముప్పా రామారావు, నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్చంద్ర, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రవినాయక్, వరుశాల ములు, వరలక్ష్మీ, వినోద్‌నాయక్, శశిధర్‌రెడ్డి, అయూబ్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మునగాల: నిజాం రాజు దోపిడి, భూస్వా ముల వెట్టిచాకిరి వ్యవస్థను ఎదురించి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో రైతులను సమీకరించిన మహా నుభావుడు కామ్రెడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పుచ్చల పల్లి సుందరయ్య భవన్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జూల కంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం, సైదా, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, వెంకటాద్రి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: రజాకార్లకు ఎదురొడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. సోమ వారం కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతనగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, దండా వెంకటరెడ్డి, నర్సింహారావు, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, జ్యోతి, దనియాకుల శ్రీకాంత్, సాయికుమార్, నాగ మణిపాల్గొన్నారు.

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న మాట్లాడుతూ సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు , మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, ఆపార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, ఆయనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, దండు రవి, నాయకులు అర్ధం శ్రీను పాల్గొన్నారు.





ప్రజాపక్షం/వలిగొండ : గొప్ప మహనీయుడు సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచంద్రర్, పట్టణ శాఖ కార్యదర్శి గర్దాసు నరసింహా, నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించాలి

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజల నుండి వారు విన్నపాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని, దీంలో ఎవ్వరూ సందేహించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చిన ప్రతీ దరఖాస్తును ప్రత్యేకంగా నమోదు చేయాలని, పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గందం టవర్ మురికి నీటి పరిస్థితి ఏంటి..?

**-గుంతలో నిల్వ ఉన్న మురికి నీటితో దుర్వాసన**
**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**
**-సమస్య పరిష్కరించాలని వేడుకోలు**








**ప్రజాపక్షం/వైరా:** అపార్ట్‌మెంట్‌లోని పారిశుద్ధ్య నీరు బయటికి వెళ్లకుండా నిల్వ ఉండడంతో చుట్టుప్రక్కల ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గందం టవర్స్ అపార్ట్‌మెంట్‌లో డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో అపార్ట్‌మెంట్‌లోని నీరు రోడ్లపై వస్తుండటంతో గత కొన్ని రోజుల క్రితం ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు పలుసార్లు గుంట కొట్టించి నీరు నిల్వ ఉంచి బయటికి తొలగించడం జరిగింది. కాని అపార్ట్‌మెంట్‌లో నీరు పెద్ద ఎత్తున మురికి నీరు రావడంతో రోడ్లపై ప్రవహిస్తూ ఉండటంతో వాహనాలు వస్తూపోతూ ఉండే సమయంలో ఆ దుర్వాసనతో కూడిన మురికినీరు ప్రజలపై పడుతూ ఉన్నాయి. పెట్రోల్ బంక్ నుండి టిఎస్ ప్రసాద్ కాంప్లెక్స్ వరకు రోడ్ల పైన అపార్ట్‌మెంట్‌లో మురికి నీరు దుర్వాసనతో పారుతూ ఉంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఈ అపార్ట్‌మెంట్ మురికి నీటి సమస్య తీర్చవలసిందెవరు? ఈ సమస్య ఏర్పడడానికి కారణం ఏమిటి. అసలు అపార్ట్‌మెంట్ నిర్మాణానికి డ్రైనేజీ నిర్మాణం లేకుండా చేయడానికి ఉన్న కారణమేమిటో కూడా తెలియని పరిస్థితి. ఎందుకంటే వందలాది మంది ఉండే అపార్ట్‌మెంట్‌లోని మురికినీరు రోడ్డు వెంబడి నిల్వ ఉండి ఆ గుంటలో నుండి బయటకు పొంగి రోడ్లపై ప్రవహిస్తుంటే అలా రోజులు గడిచిపోతున్న ఈ సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. మున్సిపాల్ అధికారులు వారి పరిధిలో అప్పటికి ఆ వ్యర్థ మురికినీరు మోటార్లు పెట్టి తొడిచి బయటకు పంపించిన సందర్భాలు లేకపోలేదు. అపార్ట్‌మెంట్ నిర్వాహకులు పూర్తిస్థాయిలో ఎందుకు ఈ డ్రైనేజీ నీరు నిల్వ గురించి సమాలోచన చేయడం లేదు. ఇప్పటికైనా ఈ మురికి నీటి సమస్యను త్వరగా పరిష్కరించకపోతే ప్రస్తుతం రోడ్ల ప్రక్కన పారుతున్న మురికి నీరు రోడ్లపైకి కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఏది ఏమైనా దుర్వాసనతో వస్తున్న మురుగునీరు రోడ్డుపై ప్రవహించడం ఆరోగ్యానికి హానికరం అని కూడా పలువురు తెలుపుతున్నారు.

# సుందరయ్య ఆశయాన్ని ముందుకు తీసుకెళ్దాం




**ప్రజాపక్షం/వైరా:** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట రథ సారధి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య అన్నారు. సోమవారం సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పి.సోమయ్య హాజరై పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు అలాగే పార్లమెంటులో ప్రజాప్రతినిధిగా ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక సూచనలు, సలహాలు నెహ్రూ ప్రభుత్వానికి ఇచ్చిన గొప్ప మేధావి సుందరయ్య అన్నారు. దేశంలో, ప్రజల్లో అసమానతలు తొలగి పోవాలని తన కుటుంబం ఉంచే ప్రారంభించి భారతదేశానికే గొప్ప ఆదర్శ కమ్యూనిస్టుగా సుందరయ్య నిలిచారని అన్నారు. సుందరయ్య మరణిచేంత వరకు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధ్యయనం చేస్తూ ప్రజలతో మమేకమై ప్రజా పోరాటాలు నిర్వహించారని, ప్రజా ఉద్యమాలను తనదైన శైలిలో పోరాటాలు నిర్వహించి ప్రజలకు ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకులు అన్నారు. వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ప్రధాన కర్తవ్యంగా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, పార్టీ రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, పట్టణ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు,వేల్పుల మేఖేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం అమలులో జిల్లాను మంచి స్థానంలో ఉంచాలి

**నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాజీవ్ యువ వికాసం పథకం అమలులో నల్లగొండ జిల్లాను మంచి స్థానంలో ఉంచేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను బ్యాంకర్లు సిబిల్ అర్హతను పరిశీలించి తక్షణమే ఎంపీడీవోలకు అందజేయాలని ఆదేశించారు.సోమవారం ఆమె రాజీవ్ యువ వికాస పథకంపై కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు . ఎల్ డీఎం శ్రామిక్, డిఆర్డిఓ,ఇన్చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖాజా నసీరుద్దీన్, మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి ,వివిధ బ్యాంకు కోఆర్డినేటర్లు హాజరైన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, ఇందుకుగాను ప్రతి దశలో ఒక సమయాన్ని నిర్దేశించి ఆ సమయంలోగా అనుకున్న లక్ష్యాలను పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు పనిచేయాల్సిందని, ఇప్పటివరకు ఈ పథకం కింద వచ్చిన 73,464 దరఖాస్తులలో బ్యాంకులకు పంపించిన 73,200 దరఖాస్తులను సిబిల్ అర్హతను పరిశీలించి సంబంధిత ఎంపీడీవోలకు వెంటనే ఇవ్వాలని తెలిపారు. ఈనెల 25 లోగా జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. కాగా ఇప్పటివరకు బ్యాంకర్లు 11వేల దరఖాస్తుల సిబిల్ అర్హతను పరిశీలించి తిరిగి ఎంపిడిఓలకు అందజేయడమే కాకుండా, 6500 దరఖాస్తులను అప్డేట్ చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి శ్రామిక్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు .తక్కినవి వెంటనే పరిశీలించి ఎంపీడీవోలకు అందజేస్తామని తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల సిబిల్ అర్హత ప్రక్రియ మంగళవారం నాటికి 60 శాతం పురోగతి సాధించాలని కలెక్టర్ అన్నారు. దరఖాస్తుల సిబిల్ అర్హత పరిశీలనలో బ్యాంకర్లు జాప్యం చేసినట్లయితే సమస్యను ఫైనాన్స్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే లబ్ధిదారులకు సంబంధించి పథకం సబ్సిడీ, రుణాన్ని మంజూరు చేసేందుకు గాను వెంటనే ఏలాంటి లావాదేవీలు లేని బ్యాంకు ఖాతాను ప్రారంభించాలన్నారు.

# ప్రజావాణికి 73 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను సూచించారు. సమీకృతి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 22న హనుమాన్ జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 22న హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బైరగోని రాజయ్య, బండారు ప్రసాద్‌లు తెలిపారు. ఉత్సవాలలో భా గంగా వివిధ రకాల పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. సోమవారం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఉత్సవాల వివరాలను ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బైరగోని రాజయ్య, బండారు ప్రసాద్ వివరించారు. ఈనెల 22న హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఉదయం 5:30 గంటలకు సుప్రభాతం సేవ, ఏడు గంటలకు మూల విరాట్ కు అభిషేకం అనంతరం గణపతి పూజ,పుణ్యాహవాచనం, మంటపారాధన, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు మహాస్నపన, అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు తమ ఇళ్ల నుండి పంచామృతాలను తీసుకురావాలని కోరారు. ఉదయం 10 గంటలకు హోమము పంచసూక్త సహిత మన్యుసూక్త భవనములు నిర్వహించడం జరుగుతుందని మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6గంటలకు స్వామివారి పల్లకి సేవ హనుమాన్ నగర్ నుంచి చౌరస్తా మీదుగా తిరిగి కృష్ణానగర్ మీదుగా హనుమాన్ నగర్ వరకు పల్లకి సేవ జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సురిగి యాదగిరి, రావెళ్ల కాశమ్మ, గుర్రం వెంకన్న, కస్పరాజు వెంకన్న, గుండెబోయిన శేఖర్, నరాల శంకర్, ఆవుల శ్రీను, ఆవుల మధు,పెద్దగోని సురేష్, ఆవుల కోటి, దిలీప్, చింత శ్రీను, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కెజిబివిని సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/కొణిజర్ల :** కొణిజర్ల మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో గల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం సందర్శించారు. విద్యార్థినిలచే రూపొందించిన పెయింటింగ్‌లు, ఆకర్షణీయమైన కాగితపు బొక్కెలు వస్తువులను పరిశీలించి విద్యార్థినిలను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ తిలకించారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ అసమానతలు తగ్గాలంటే చదువే ప్రధాన మార్గమన్నారు. మన తల్లిదండ్రులకు చదువుకునే అవకాశం రాలేదని ఇప్పుడు మీరు చదువును సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఆడపిల్లల పట్ల వివక్ష తగదని ఆయన అన్నారు. కెజిబివి విద్యార్థినిలు గొప్ప విజయాలను సాధించి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ కోరారు. పది, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశా



ఖాధికారి సామినేని సత్యనారాయణ, కెజిబివి కో ఆర్డినేటర్ తులసి, తహసీల్దార్ రాము తదితరులు పాల్గొన్నారు.

# 22 నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 22 నుంచి 25 వరకు నిర్వహించనున్నట్లు డిఐఈవో కె. రవిబాబు తెలిపారు. ప్రతి రోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. జిల్లా అధికారులతో సోమవారం ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేస్తున్నామని రవిబాబు తెలిపారు. అన్ని పరీక్షా



కేంద్రాల్లో ఎఎన్ఎంలను ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని పరీక్షా సమయంలో నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పరీక్షల విభాగాపు బాధ్యులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 11,780 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 3,681 మంది హాజరు కానున్నారని తెలిపారు. మొత్తం సప్లమెంటరీ పరీక్షలకు 15,461 మంది హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సిబ్బంది నియామకం పూర్తయిందన్నారు.

# జాబ్‌మేళాపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఈ నెల24న శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మెగాజాబ్‌మేళా నిర్వహించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సోమవారం వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ నియోజకవర్గంలో ఐదు మండలాలఅ ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాబ్‌మేళా గురించి పెద్ద ఎత్తున మండలాల్లో ప్రచారం చేయాలని నిరుద్యోగులు జాబ్‌మేళాలను సద్వినియోగం చేసే విధంగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. 5000 పైగా ఉద్యోగాలు 80 కంపెనీల అధిపతులతో మెగా జాబ్‌మేళాను నిర్వహించదలిచామని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, దొడ్డా




పుల్లయ్య, స్వర్ణ నరేందర్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, వీరంశెట్టి సీతారాములు, గద్దె మల్లికార్జున్, జవ్వాజి నాగరాజు, నాగబోయిన కృష్ణ, తోటకూర గోపి, రావూరి అజయ్, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ నుండి బెల్ట్ షాపులకు మద్యం తరలింపు




**-మద్యం క్వార్టర్లు పట్టుకున్న ఎక్సైజ్ పోలీస్**
**-నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు**
**-ఎక్సైజ్ సిఐ మమత**

**ప్రజాపక్షం/వైరా:** ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ నుండి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా తల్లాడ , వైరా మండలాల్లో బెల్టు షాపులకు మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. సుమారు 60 నుంచి 80 కోటర్లు బెల్టు షాపులకు తీసుకెళుతుండగా సమాచారం అందుకున్న పోలీస్ అధికారులు పట్టుకున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ అంటే ఏమిటి దాని యొక్క విధి విధానాలు అమలు ఏ విధంగా ఉండాలి. కాని వైరాలోని ఆర్‌కె బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు చేస్తున్న పని ఏమిటి, నిర్వాహకులు బెల్ట్ షాపులకు మందు తరలించడం ఏమిటి?.దీనిపై చర్యలు తీసుకునేందుకు ఎక్సైజ్ అధికారులు



చాకచక్యంగా అందుకొని తరలిస్తున్న క్వార్టర్లనఅదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు**

బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన నిబంధనలు పాటించకపోయినా చట్టపరంగా వారిపై చర్యలు తప్పవని వైరా ఎక్సైజ్ సిఐ మమత తెలిపారు. రెస్టారెంట్ నిర్వాహకులు బెల్ట్ షాపులు ప్రోత్సహించి బెల్ట్ షాపులకు మందును తరలిస్తే జిల్లా పై అధికారుల సూచనల మేరకు వారిపై చర్యలు తీసుకుంటామని మమత తెలిపారు.

# పుచ్చలపల్లి జీవితం ఎందరికో ఆదర్శం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రావి వీర వెంకయ్య భవన్ లో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా సుందరయ్య చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండు రంగారావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టుల్లో, ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు స్వతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు గాంధీ సుందరయ్య జీవితం ఎందరికో ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ



సభ్యులు మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, ఓలేటి శ్రీహరి, రాము, రత్న కుమారి, భాస్కర్, వెంకటేశ్వరావు, లక్ష్మ ణ్, ప్రసాద్, రఫీ, వలి, సైదా ఖాదర్ ,మీరాజ్, జిలాని, బడే తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో తహసీల్దార్ల బదిలీలు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో పలువురు తహశిల్దార్లుకు బదిలీలు జరిగాయి. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దమ్మపేట తహిశిల్దార్‌గా బి భగవాన్‌రెడ్డి, అశ్వరావుపేట తహశిల్దార్‌గా వీరభద్రం, సుజాతనగర్ తహశిల్దార్‌గా వి.కృష్ణప్రసాద్, బూర్గంపాడు తహశిల్దార్‌గా శిరీష, కరకగూడెం తహశిల్దార్‌గా ప్రతాప్, కలెక్టరేట్ పరిపాలనాధికారిగా అనంత రామ కృష్ణ, అన్నపురెడ్డిపల్లితహశిల్దార్‌గా పుల్లారావు, భద్రాచలం తహశిల్దార్‌గా డి జగదీశ్వరప్రసాద్, జూలూరుపాడు తహశిల్దార్‌గా టి శ్రీనివాస్, స్వాతిబింధును కలెక్టరేట్ అధీకృత అధికారి (ఎల్‌ఆర్)గా, భద్రాచలం ఆర్డిఓ కార్యాలయ డిఏఓగా ఆర్ రాజేంద్రప్రసాద్,ములకలపల్లి తహశిల్దార్‌గా బి గన్య, మణుగురూ తహశిల్దార్‌గా ఏ నరేష్, పినపాక నయాబ్ తహశిల్దార్‌గా ఉన్న సమ్మయ్యను ఇంచార్జ్ తహశిల్దార్‌గా, నాయబ్ తహశిల్దార్‌గా ఉన్న పి ముత్తయ్యను ్థత్తయ్యను ఇంచార్జ్ తహశిల్దార్‌గా బదిలీ చేశారు. ఈ మేరకు వీరు విధుల్లో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.

# భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ బదిలీ

**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం తహశిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న టి శ్రీనివాస్ జూలూరుపాడు తహశిల్దార్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డి జగదీశ్వరప్రసాద్ నియమితులయ్యారు. శ్రీనివాస్ భద్రాచలం తహశిల్దార్‌గా ఎన్నికల బదిలీల్లో భాగంగా 2023 ఆగష్టు నెల్లో భద్రాచలంలో విధుల్లో చేరారు. ఆ నాటి నుండి తన దైన శైలిలో రెవన్యూ పరిపాలన సాగించారు. భద్రాచలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రీరామ నవమి, ముక్కోటి ఏకాదశి ఉత్సవాల విజయవంతంలో కృషి చేశారు. శ్రీరామనవమి నాడు తెల్లవారు ఝామున ఆలయంలో జరిగే రెవెన్యూ సేవలో రామదాసు ప్రతినిధిగా ఆయన పూజలు నిర్వహించారు. భద్రాచలం రెవెన్యూ మండపంలో జరిగే రాపత్తు సేవలో పాల్గొన్నారు.

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని ఒక గ్రామంలో బాల్య వివాహాన్ని చేస్తున్న సమయంలో అంగన్‌వాడీ, సిడిపిఓ సిబ్బంది వెళ్లి వివాహాన్ని అడ్డుకున్నారు. తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి ఎమ్మార్వో తహశీల్దార్ పులి సాంబశివుడు ముందు ప్రవేశపెట్టి బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిత తెలిపారు.

# సుజాతనగర్ తహశీల్దార్‌గా వి కృష్ణ ప్రసాద్

**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ మండల తహశీల్దార్‌గా వి కృష్ణ ప్రసాద్ పదవి బాధ్యతలను సోమవారం చేపట్టారు. గతంలో అశ్వారావుపేట తహశీల్దార్ గా పనిచేసే బదిలీపై సుజాతనగర్ తహశీల్దార్ గా వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో పనిచేసిన తహశీల్దార్ బదిలీలో భాగంగా గుడి చుట్టూ శిరీష బూర్గంపాడు తహశీల్దారుగా వెళ్లారు.

# బొడ్రాయి ప్రతిష్ఠకులక్ష రూ. లక్ష విరాళం

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల పరిధిలో నర్సాపురం గ్రామంలో గల కోదండ రామాలయ ప్రతిష్ట, బొడ్రాయి ముత్యాలమ్మ ప్రతిష్ట ఈనెల 29,30,31 తేదీల్లో అత్యంత వైభవితంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు తాండ్ర నారాయణ ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరాటి ప్రసాద్, కోడుమూరు పుల్లారావు, డాక్టర్ గోపి, తాండ్ర బుచ్చిబాబు, ఇనుగంటి రాము, గోపాల్, పువ్వాలా లలితారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు టివిన్‌ఆర్ ట్రస్ట్ వారికి, ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రామ భక్తి కమిటీ సభ్యులు ఎర్రగొల్ల రామారావు, జజ్జూరి కృష్ణ, గుంట్రూ సాయిరాం, మరీడు నాగు, బజ్జూరి ఈశ్వర్, పామర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ నూతన అధ్యక్షులుగా ఆళ్ల, బత్తినేని

**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలో జానకీపురం, నారయణపురం గ్రామాలలో ఏఐసిసి, పిసిసి, స్థానిక శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అదేశాల మేరకు కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, ఆత్మకమిటీ ఛైర్మన్ కర్నాటి రాంకోటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి చేబ్రోలు వెంకటేశ్వరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్



గ్రామ నూతన అధ్యక్షుల ఎన్నిక సోమవారం నిర్వహించారు. జానకీపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆళ్ల లాయర్ బాబు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నారాయణపురంలో నిర్వహించిన ఎన్నికలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా బత్తినేని తిరుపతయ్య ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్లకుంట కిరణ్, కర్లకుంట జయరాజు, తుపాకుల విశ్వనాథం, కర్లకుంట ప్రసాద్, నరేంద్ర, యంగల ప్రేమానందం, గంద్ర నరేష్, గొగుల కృష్ణ, బొల్లిపోగు నరేష్, పెంటాల ఆవినాష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం తహశీల్దార్‌గా లూథర్ విల్సన్

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండల తహశీల్దార్‌గా లూథర్ విల్సన్ నూతనంగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఖమ్మం జిల్లాలోని పలు మండలాల తహశీల్దార్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేయగా ఖమ్మం రఘునాథపాలెం మండలంలో విధులు నిర్వహిస్తున్న లూథర్ విల్సన్‌ను తిరుమలాయపాలెం తహశీల్దార్‌గా బదిలీ చేయగా సోమవారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పనిచేసిన తహశీల్దార్ పివి రామకృష్ణ మార్చి 31న పదవి విరమణ పొందగా



ఆయన స్థానంలో ఇంచార్జి తహశీల్దార్‌గా సుధీర్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ నియమించారు. ఇంచార్జి తహశీల్దార్‌గా ఉన్న సుధీర్‌ను డిప్యూటీ తహశీల్దార్‌గా నియమించగా తిరుమలాయపాలెం డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నర్సింహారావును నేలకొండపల్లి మండలానికి బదిలీ చేసినట్లు తెలిసింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన లూథర్ విల్సన్‌కు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.